www.asthram.com
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక
సోమవారం 15
సెప్టెంబర్ 2025
సంగారెడ్డి సంచిక :21 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## జోరుగా ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్

ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్ ప్రక్రియ జోరందుకుంది. 2025-26 అసెసమెంట్ ఇయర్ (ఏవై)కు సంబంధించి ఇప్పటి వరకు ఆరు కోట్లకు పైగా ఐటీ రిటర్న్‌లు దాఖలైనట్టు ఆదాయ పన్ను (ఐటీ) శాఖ శనివారం ప్రకటించింది. వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ), ఆడిట్ అవసరం లేని సంస్థలు సోమవారం లోగా పెనాల్టీ లేకుండా తమ ఐటీ రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చు. 'ఇప్పటి వరకు ఆరు కోట్లకుపైగా ఐటీ రిటర్న్‌లు ఫైల్ అయ్యాయి. ఫైల్ అయినా రిటర్న్‌లను ఇంకా లెక్కిస్తున్నాం. ఈ మైలురాయిని అందుకునేందుకు సహకరించిన పన్ను చెల్లింపుదారులు, వృత్తి నిపుణులకు కృతజ్ఞతలు' అని ఐటీ శాఖ సామాజిక మా?ధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేసింది. రిటర్న్‌ల ఫైలింగ్, పన్ను చెల్లింపులు, ఇతర విషయాల్లో పన్ను చెల్లింపుదారులకు అవసరమైన సాయం అందించేందుకు తమ 'హెల్ప్ డెస్క్' 24 గంటలూ పని చేస్తున్నట్టు ఐటీ శాఖ తెలిపింది.

## వ్యూహం మారింది..
# గేరు మార్చింది

- వారి విషయంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్..
- ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కారు పార్టీ గేర్ మారుస్తోంది
- ఇప్పటికే అసెంబ్లీలో.. సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోన్న బీఆర్ఎస్..
- ఇప్పుడు ప్లాన్-సితో ప్రజల్లోనూ తేల్చుకునేందుకు సిద్ధమైంది
- అనర్హత ఎమ్మెల్యేల విషయంలో వ్యూహం మార్చి..
- వాళ్ల వాళ్ల నియోజకవర్గాల్లోనే సభలు స్టార్ట్ చేయడం ఆసక్తి రేపుతోంది.



హైదరాబాద్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను వదిలిపెట్టేదే లేదంటోంది బీఆర్ఎస్. అన్ని వైపుల నుంచి ఒత్తిడి తెచ్చి.. కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ వేదికగా కొట్లాడడం.. సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేయడం ద్వారా ప్లాన్-ఏ, ప్లాన్-బిని అమలు చేసింది. ఇప్పుడు.. నీ ఇంటికొస్తా.. నీ నట్టింటికొస్తా అన్నట్లు.. ప్లాన్-సితో.. ఏకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనే తాడోపేడో తేల్చుకునేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే.. ముందుగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల గడ్డ నుంచి గర్జన స్టార్ట్ చేసింది. గద్వాల గర్జన సభకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణమోహన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. పార్టీ మార్పుపై గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను - మిగతా3లో



## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

- ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్..
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల
- నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపు


హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నేటి(సోమవారం, సెప్టెంబర్ 15వ తేదీ) నుంచి ఉన్నత విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్ అసోసియేషన్ వెల్లడించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపునిచ్చింది. డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, - మిగతా3లో



## నా మేధస్సు.. విలువ నెలకు
## రూ.200 కోట్లు..

- నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు
- తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదు
- 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?
- నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు.
- నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది
- నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని.



## అస్సాంలో భూకంపం..
## 5.8 తీవ్రతతో ప్రకంపనలు

- భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం.
- ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడి
- మేఘాలయ, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు

# ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది



- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారు
- రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు
- ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు

సికింద్రాబాద్

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర భాజపా నేతలు**

కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు.



## నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

- 'నేను శివభక్తుణ్ని.. ఆ విషాన్ని నేను హరించేస్తా'
- 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది
- నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని
- దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు.
- నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను.
- కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది
- ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడింది
- పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టింది

# హైకమాండ్‌దే నిర్ణయం

- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సీఎం సమీక్ష
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి
- పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి
- నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి
- కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష చేపట్టారు. ఆదివారం (సెప్టెంబర్ 14వ తేదీ) జూబ్లీహిల్స్ ఎన్నికపై పలువురు కాంగ్రెస్ నేతలతో చర్చిస్తున్నారు. దీనికి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మంతరులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లతో సర్వే ఏజెన్సీల నుంచి పలువురు హాజరయ్యారు. ఈ నెలాఖరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు , అభ్యర్థి ఎంపిక పై మంత్రులతో సీఎం చర్చిస్తున్నారు. జూబ్లీహిల్స్ రేసులో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్‌లు పోటీలు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సీక్రెట్ సర్వే రిపోర్ట్‌ను సీఎంకు అందజేశారు పీసీసీ చీఫ్ దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి.కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది. - మిగతా3లో

# గౌడా సంఘ యూత్ నూతన కమిటీ ఏర్పాటు ....

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ చెల్పూర్ లో నూతన కమిటీ ఏర్పాటు ..
పోటా పోటీనా యూత్ ఎలక్షన్ అధ్యక్ష పదవి పోలింగ్ ..
చెల్పూర్ గ్రామా యూవకుడు పంజాల గణేష్ గౌడ్ యూవజన అద్యేక్షునిగా నియామకం ..
గౌడా సంఘ అభ్యున్నతి కోసం అహర్నిశలు కొట్లాడుతానని గౌడ కుల ఆడబిడ్డ ఐన ఎల్లమ్మ సాక్షిగా ప్రమాణం ..
ఉమ్మడి చెల్పూర్ గ్రామా పంచాయతీ గౌడ కులస్థులు మరియు యూవజన నాయకులూ హర్షం ..



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఉమ్మడి చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్లమ్మ ఆలయం వద్ద ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి సంబంధించిన గౌడ కుల యువకులు నుతన క్రయవర్గం ఏర్పాటు చేసుకొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడుతూ ఎన్ని ప్రభుత్వాలు మరీనా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోయేసరికి గౌడ కుల యూవత ఏకం ఐ ఉమ్మడి చెల్పూర్ గ్రామపంచాయతీ లో అనగా చెల్పూర్ , శలపల్లి , ఇందిరానగర్ , రాజపల్లి , కురుమపల్లి , గ్రామాలలోని యూవత ఒక్కటిగా నిలిచి నూతన గౌడ యూవత కౌండిన్య యూత్ అసోసియేషన్ అని నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని ఉమ్మడి చెల్పూర్ గ్రామా పంచాయతీ పరిధిలో హెూరా హెూరీగా ఎలక్షన్ నిర్వహించారు . ఈ ఎలక్షన్ లో ఉమ్మడి చెల్పూర్ గ్రామా యూత్ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు , ఈ క్రమంలో 11 ఓట్ల మెజారిటీ తో అధ్యక్షుడిగా గెలుపొందిన పంజాల గణేష్ తండ్రి తిరుపతి గౌడ్ , ఉపాధ్యక్షుడిగా మోడెమ్ శివ ప్రసాద్ తండ్రి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గా పంజాల అరవింద్ కోశాధికారిగా పంజాల శివ కుమార్ ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా గుడెల్లి రమేష్ మరియు నగునూరి అనిల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ప్రతి బూత్‌లో జాతీయ జెండా ఎగరాలి



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షం2025 మండల కార్యశాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అకుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. అదే రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 25న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమం ప్రతి బూత్‌లో చేపడతామని తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు గ్రామ దేవాలయాలు, క్రీడా ప్రాంగణాలలో కార్యకర్తలు స్వయంగా శుభ్రపరిచే విధంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఖాదీ వస్త్రాల ప్రచారం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బీజేపీ సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం2025 మండల కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, నల్ల లింగారెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగొప్పుల రమేష్, రావుల విజయ్ బాబు, మురహరి గోపాల్, మండల కోకన్వీనర్ తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, ఇంగ్లే రమేష్, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, తిప్పరబోయిన సమ్మయ్య, ఏడ్ల రమేష్, మాదాసు మొగిలి, రామ్ శివ, బి. గణేష్ తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పగిడేరు గ్రామంలో జియోథర్మల్ ప్రాజెక్టు ను పరిశీలించిన డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు





**సామాన్యుడి అస్త్రం: ములుగురు :** తేదీ 14.9.2025న, ఆదివారం నాడు డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్, ఓఎన్జీసీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ సునీల్ కుమార్, జనరల్ మేనేజర్ ఎస్.ఎస్. మాయల్, జనరల్ మేనేజర్ కిరణ్ తో కలిసి పగుడేరు గ్రామంలో జీవధర్మన్ ప్రాజెక్టును పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో ముందుగా డైరెక్టర్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు పగిడేరు సింగరేణి జియో థర్మల్ విద్యుత్ ప్లాంట్ సందర్శించారు. ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యం 20 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్య పెంపుకు అవకాశాలు పరిశీలించాలని సంబంధిత అధికారులతో సమాలోచనలు జరిపారు. అనంతరం డైరెక్టర్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులతో పీ కే ఓసి 2 గనిని వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను సందర్శించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఓపెన్ కాస్ట్ గనులలో చేరే వర్షపు నీరుని బయట పంపే విధంగా ముందస్తు చర్యలు చేపట్టి సరిపడే మోటర్లు కండిషన్లు ఉండేలా సంబంధిత బాధ్యులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, బొగ్గు రవాణాకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగుచర్యలు చేపట్టాలని అధికారులను వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్,జీఎం కనకయ్య, జీఎం శ్రీనివాస్,ఏజీఎం పంకజ్, డీజీఎం రాజ్ కుమార్, డీజీఎం శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ బీ. శ్రీనివాస్, ఇన్చార్జి ప్లానెట్ ఆఫీసర్ వీరభద్ర రావు, ఎస్.ఓ టు జీఎం బీ. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ కనకయ్య, ఎక్స్ప్లరేషన్ జనరల్ మేనేజర్ బీ.ఎస్. రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీకే ఓసి వీరభద్రుడు, పీకే ఓసి 2 మేనేజర్ సురేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే. శ్రీనివాస్, ఏరియా సర్వే ఆఫీసర్ దయాకర్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బబ్బుల్ రాజ్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్.

100 మందికి పైగా ఉచితంగా పరీక్షలు మందులు పంపిణీ.
గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం.
లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్.



**సామాన్యుడి అస్త్రం అశ్వాపురం:** ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని గొందిగూడెం కొత్తూరు గ్రామంలో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా వివిధ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారులి. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్యం అందించాలని సంకల్పంతో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకటేశ్వర రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల కష్టాలు




**సమాన్యుడి అస్త్రం జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు రైతుల పడిగాపులు వివరాల్లోకెళ్తే రైతులు గత కొన్ని రోజుల నుండి యూరియా కోసం వేచి చూస్తున్న కనీసం అందుబాటులోనికి రాకుండా రైతులను ఇబ్బంది చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది వచ్చిన రైతులకు కాకుండా మరోవైపు నుండి రాజకీయ నాయకులకు కొమ్ముకాస్తూ,అధిక ధరలకు అమ్ముకుంటున్నారని రైతులు వ్యక్తం చేస్తున్నారు దీనిపై రైతులు అగ్రికల్చర్ ఆఫీసర్ నీ ప్రశ్నించగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో పనిచేస్తున్న వారికే తెలుస్తుందని వారిని అడగండి సమాధానం ఇవ్వడం పై రైతులు ఒక అధికారి అయి ఇలా సమాధానం ఇవ్వడం సమన్వయం కాదని దీనిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతులందరూ ఏకమై ధర్నా రాస్తా రోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు వెంటనే రైతులకు ఇబ్బంది లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని హెచ్చరించారు

## ఫిక్స్డ్ డిపాజిట్ పట్ల అవగాహన సదస్సు




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని డీసీబీ బ్యాంకు కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ఫిక్స్ డిపాజిట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సమ్మెట సురేష్ మాట్లాడుతూ బ్యాంకు లో ఫిక్స్ డిపాజిట్ పట్ల, గోల్డ్ లోన్స్, సేవింగ్ అకౌంట్స్, ఇతర బ్యాంకింగ్ సేవలు గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు మహమ్మద్ నభి, శ్రీలత,మహేష్, ప్రవీణ్, రిటైర్ ఉపాధ్యాయులు టి మోహన్ రావు, బుర్ర విటల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోకటి సురేష్ గారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**సామాన్యుడు అస్త్రం వైరా :** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ ఇటీవల స్వర్గస్తులైనారు.. కాగా ఈరోజు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్ర గారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, సుజాతనగర్ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ, జూలూరుపాడు మండలం నాయకులు రాంశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్ధన్, సొసైటీ డైరెక్టర్ పాపిన్ని వెంకయ్య, మద్దిశెట్టి ప్రకాష్, గుమ్మడి వెంకటేశ్వర్లు, తాళ్లూరి వీరయ్య, తాళ్లూరి అచ్చయ్య, బాదావత్ లక్ష్మణ్, పోతిన్ని బాబు, నూతి శేషయ్య యువజన నాయకులు మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు నవీన్ రాథోడ్




**సామాన్యుడు అస్త్రం వైరా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మార్కెట్ యార్డు నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ తీయడం జరిగింది లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని జరుగుతున్న కుట్రలను ఘోరంగా ఖండిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గర్వభంగిమలతో బంజారా బిడ్డలు కదం తొక్కారు.. పాల్గొన్న గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు నవీన్ రాథోడ్. వేలాదిగా తరలి వచ్చిన బంజారా సోదరసోదరీమణుల ఆవేశం, ఆత్మగౌరవ ధ్వనులతో నగరం మార్మోగింది. లంబాడీల ఏకతా శక్తిని చాటిన ఈ ర్యాలీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.

# యూట్యూబ్ న్యూస్ చానెల్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక

**కొత్త కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించిన రాష్ట్ర కమిటీ**

**రాష్ట్ర నలుమూలలనుంచి యాభై మందికి పైగా హాజరైన యూట్యూబ్ ఛానెల్స్ ప్రతినిధులు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** తెలంగాణ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జయగణేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా యూట్యూబ్ న్యూస్ ఛానల్‌ల సీఈఓ లు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించిన ఈ ఎన్నికలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులిపాటి పాపారావు మాట్లాడుతూ జర్నలిజం ఒక పవిత్రమైన బాధ్యత అని, ముఖ్యంగా నేటి కాలంలో యూట్యూబ్ ఆధారిత జర్నలిజం వేగవంతమైన సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. మీడియా యొక్క అసలు బలం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను వెలుగులోకి తేవడంలోనే ఉందని స్పష్టం చేశారు. యూట్యూబ్ జర్నలిస్టులు మరింత బాధ్యతతో పనిచేస్తూ, నైతిక విలువలు కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన కమిటీ ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, సామాజిక సమస్యలను ఎటువంటి భయం లేకుండా ప్రజల ముందుంచాలని సూచించారు. ప్రతి జర్నలిస్టు తన వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావిస్తేనే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా గౌరవ అధ్యక్షుడు టి.రామ్ నరసింహ అధ్యక్షుడు అనిశెట్టి సతీష్ కుమార్ ఉపాధ్యక్షుడు మాలోత్ వేణు , ప్రధాన కార్యదర్శి కోడి రెక్కల కమలాకర్, కార్యదర్శి బీరా రవీందర్ నాథ్, సహాయ కార్యదర్శి దాస్యం మహేష్, ట్రెజరర్ శనగ లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బృహస్పతి శ్రీరామ్, ఋషి కుమార్ కార్యవర్గ సభ్యులు మోట జగదీష్, భూపతి అశోక్, సురేష్, ప్రసాద్ లను రాష్ట్ర కమిటీ అభినందించింది. భవిష్యత్తులో జిల్లాలో యూట్యూబ్ న్యూస్ జర్నలిస్టుల సంక్షేమం కోసం వారికి కావలసిన రక్షణ కోసం అలాగే వృత్తి నైపుణ్యాల పెంపుకోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని పులిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ యం.డి ఫైసుద్దీన్, జనరల్ సెక్రటరీ పులకంటి శ్రీనివాస్, ట్రెజరర్ రామ్టెంకి శ్రీనివాస్, సెక్రటరీ రామడుగు కొనరన్న, పల్లె నరసింహ రెడ్డి, సహాయ కార్యదర్శి కర్రే, నరేందర్, గౌరవ సలహాదారు యం డి గౌస్ పాషా, ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డి.ప్రేమ్ కుమార్, భరత్ జిల్లా స్థాయి సభ్యులు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 17 న చలో జనగామ



**సామాన్యుడి అస్త్రం జనగామ :** వీర తెలంగాణ సయుధ పోరాటనికి వారసులు కమ్యూనిస్ట్ లే చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో గ్రామ కార్యదర్శి పోలు సంపత్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అంటరానితనం పోవాలని మట్టి మనుషులను తట్టి లేపిన వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయడానికి సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 17వ వరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట ఉత్సవాలను జరపాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా జనగామ జిల్లాలో యోధుల యాదిలో వివిధ రూపాలలో ఆవిష్కరణలు ర్యాలీలు శౌర్య యాత్రలు సభలు సమావేశాలు నిర్వహించటంతో పాటు సాయుధ పోరాట నాయకుల కుటుంబ సభ్యుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది సయుధా పోరాట ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17న జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుంది ఈ సభను జయప్రదం చేయాలని జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల్ని కోరుచున్నాము ఆనాడు నైజాం రజాకార్లు జాగీర్దార్లు జమీందారులు భూస్వాములు భూములను వారి చేతిలో ఉంచుకొని ప్రజలను దోపిడీకి పీడనకు గురిచేస్తున్న వారికి వ్యతిరేకంగా పీడనకు గురవుతున్న ప్రజల్ని ఏకం చేసి పోరాటం చేయటంతో పాటు కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండా పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూములు పేదలకు పెంచడంతోపాటు మూడువేల గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పాటు చేసుకోవడం ఈ పోరాటంలో నలుగువేల మంది అమరులైనారు ఈ పోరాట ఫలితంగా దేశంలో భూసంస్కారణాలు రావడానికి నాంది పలికింది సయుధ పోరాటంలో అమరులు అయిన అమరవీరులకు సిపిఎం జనగామ జిల్లా కమిటీ జోహార్లు అర్పిస్తుంది ఈ పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని బిజెపి.ఆర్ఎస్ఎస్ వారు విముక్తి వియోచన అంటూ చావు కేకలు పెడుతున్నారు ముస్లిముల నుండి హిందువులకు విముక్తి జరిగిందని కొత్త వాదాన్ని ఎత్తుకున్నారు వాస్తవానికి నైజం సంస్థలో ముస్లింలే మొదట కమ్యూనిస్టు పార్టీని స్థాపించడమే కాక ఐదు సంవత్సరాల పోరాటంలో అనేకమంది ముస్లింలు సాయుధ పోరాటంలో పాల్గొన్నారు ఈ వాస్తవాన్ని ఏల కప్పిపుచ్చుతున్నారు కమ్యూనిస్టులు ఏ వర్గం నుండి వచ్చిన తమ ఆస్తులు దానం చేయటమే కాక తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నాయకత్వం వహించి నైజం దుష్ట పాలనను జమీందారీ విధానాన్ని రద్దు చేయించడమే కాక భారతదేశంలో విలీనం చేయించారు నాటి పోరాటంతో ఎలాంటి సంబంధం లేని వారు నేడు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ పోరాటానికి మతం రంగు పులిమి ఓట్ల రాజకీయం చేస్తున్నారు మతపరంగా రెచ్చగొడుతున్నారు సయుధా పోరాటానికి వక్ర భాషాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు.అని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,ఇర్రి అహల్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమీటి సభ్యులు మునిగాల రమేష్, మండల కార్యదర్శి సాదం రమేష్, గ్రామ కార్యదర్శి పోలు సంపత్, మండల కమీటి సభ్యులు సాదం శ్రీనివాస్, రైతు సంఘం మండల అధ్యక్షులు గద్ద కుమార్, ఊరడి రవి, సాదం రాజు, ఊరడి బుచ్చి రాజ్, సాదం రామరాజు, పోలు శ్రీనివాస్, నారబోయన బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# చిటకోడూరు రిజర్వాయర్ వాటర్ ఫిల్టర్ బెడ్లను పరిశీలిస్తున్న బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో చిటకోడూరు రిజర్వాయర్ ను పరిశీలించడం జరిగింది వారు మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి జనగామ పట్టణ ప్రజల మంచినీటి కోసం నిర్మించినటువంటి రిజర్వాయర్లో పెద్దపెద్ద వృక్షాలు, మలినాలు, నాచు వంటి వాటిని తీసేసి శుభ్రపరచకుండా లోప భూయిష్టంగా నిర్మించినటువంటి నీటి శుద్ధి కేంద్రంలో సరైన సౌకర్యాలు లేవని, ఫిల్టర్ బెడ్లను ఆధునికరించాలని కనీసం అక్కడ సంబంధిత అధికారులు లేక రసాయనాలు ఏం మోతాదులో కలుపుతున్నారో కూడా తెలియని పరిస్థితి అని ఇక్కడ మొత్తం అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని అదేవిధంగా ప్రభుత్వం పట్టణంలో నివసిస్తున్న దాదాపు లక్ష యాభై వేల ప్రజలకు కనీసం ఒక గ్లాసు మంచినీటిని కూడా అందించలేకపోతుందని పట్టణంలో రెక్కాడితే కాని డొక్కాడని పేద ప్రజలు నెలకు సుమారు 2000 నుండి 3000 రూపాయలు కేవలం మంచినీటి మీదనే వెచ్చిస్తున్నారని పాల కంటే నీళ్లపై ఎక్కువ డబ్బులు ఖర్చు చేస్తున్నారని అక్కడినుంచి సరఫరా అయ్యే నీరు తాగడం మాట అటుంచి కనీసం ఇంటి అవసరాల కోసం కూడా వాడుకోలేని దుస్థితి అని కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని పట్టణ ప్రజలందరికీ పరిశుభ్రమైన త్రాగు నీటిని అందించాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ ,పట్టణ ఉపాధ్యక్షులు బింగి రమేష్ ,హరి ప్రసాద్ ,పట్టణ కార్యదర్శి దూసరి శివకృష్ణ, జిల్లా కార్యదర్శి సతీష్, బీజేవైయం నాయకులు విజయ్ ,మహిపాల్ ,నవీన్, అభినయ్ ,రాఫ్తార్ ,చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో





**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ జరిగిన 29 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని విక్టరీ చోటోఖాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు, మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. పథకాలు సాధించిన వారిలో అండర్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో మాట్ల జెస్సిక, అండర్ 8 సంవత్సరాల బాలికల విభాగంలో చెల్లోజు అక్షయ, అండర్ 8 సంవత్సరాల బాలుర విభాగంలో బండ శ్రీరామ్, మహేశ్వరం అశ్విత్ చంద్ బంగారు పథకాలు గెలుపొందగా, అండర్ 14 సంవత్సరాల బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఓరుగంటి అక్షిత్ మణివర్ధన్, 12 సంవత్సరాల బాలుర విభాగంలో ఓరుగంటి నిక్షిత్ మణివర్ధన్, మట్ల సామ్యేల్ జాన్, సిల్వర్ మెడల్స్ గెలుపొందగా, బాలికల కలర్ బెల్ట్స్ విభాగంలో హృతిక, ఆంధ్రగుండా వర్షిని, బండ అవంతిక లు కాంస్య పథకాలు గెలుపొందారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ ఫోటో కం కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, సీనియర్ మాస్టర్లు సదాశివుడు, బాబురావు, సురేష్, గిద్దలూరు శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

## క్రీడలకు వెలుగు.. మన సాయంతోనే కలుగు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**అంజన్ గౌడ్ సహకారంతో క్రికెట్ క్రీడాకారులకు రూ.1.50 లక్షల సాయం**

**క్రికెట్ కిట్లు, డ్రెస్సులు, బూట్లు, క్రీడా సామాగ్రి పంపిణీ**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** క్రీడాకారులతోనే దేశానికి వెలుగు.. ఆ వెలుగును నిరంతరం కాపాడాల్సింది దాతలే.. నిరుపేద ఆణిముత్యాలను గుర్తించండి.. క్రీడల దిశగా వారికి ప్రోత్సాహం అందించండి.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.షాద్ నగర్ మినీ స్టేడియాన్ని క్రీడాకారుల కోసం కోట్లు వెచ్చించి అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే తాను స్వచ్ఛందంగానే కాకుండా, దాతల ద్వారా క్రీడాకారులకు అవసరమైన పరికరాలు ఇచ్చి ఆదుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యే కోరిక మేరకు దాత అంజన్ గౌడ్ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా రూ. 1,50,000 విలువైన క్రికెట్ కిట్ లు, డ్రెస్సులు, బూట్లు, క్రీడా సామాగ్రి స్థానిక క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో ఎంతో ప్రతిభ ఉంటుందని, వారి నైపుణ్యానికి పదును పెడితే అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. భవిష్యత్తులోనూ క్రీడాకారులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతి రెడ్డి, అసలు ముక్తార్ అలీ, బచ్చలి నరేష్, ఖదీర్, మాధవులు యాదవ్, మురళీమోహన్ (అప్పి), గోపాల్ నాయక్, షాద్ నగర్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు రవితేజ, కబీర్, మహమూద్, మున్నా, మతిన్, శివకుమార్, శివాజీ, మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మిలాదున్ నబి వేడుకలు:



**సామాన్యుడి అస్త్రం కల్వకుర్తి :** ఆమనగల్లు పట్టణంలో ఆదివారం నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమనగల్ పట్టణంలో మజీద్ ఆవరణలో ముస్లింలందరూ ప్రార్థనలు నిర్వహించి పవిత్ర ఖురాన్ ను దైవవాని రూపంలో ప్రవక్త అవతరింపజేసి సర్వ మానవాళికి తెలియజేశారు. అందుకే ఆ ప్రవక్త ప్రవచనాలు అందరి జీవనశైలికి హితోపదేశాలు అయ్యాయి. ముస్లిం మైనార్టీ సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు.జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మాసూమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీకి ముస్లిం మైనార్టీ నాయకులు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమానికి సిఐ జానకిరామ్ రెడ్డి , ఎస్సై వెంకటేష్ మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు పాపిశెట్టి రాము,లు ముఖ్య అతిథులుగా హాజరై జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మాసూమ్ తోకలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై నారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబి వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు గౌస్ మయినుద్దీన్, జబ్బార్, సయ్యద్ ఖలీల్ ,రజాక్, జలాల్ ,అఫ్జల్, ఎంఏ పాషా, నయుం, అజహర్, కరెంటు వహీద్, ఫరూక్,అబూ, అమీర్ పాషా, అబ్బాస్, అలీమ్ , కలీం, హఫీజ్ నూర్ ముస్తఫా నౌ జవాన్ కమిటీ సభ్యులు అహ్మద్,అసద్, అఫ్రోజ్, గౌస్, ఫిర్దోజ్, ఫహాద్, ఆఫ్రిది, అక్బర్ ,ఇమ్రాన్ ,సోహెబ్, సోహెల్, సమీర్, సల్మాన్, ముదస్సిర్, సోను, పాషా, ముజామిల్, రేహాన్, హనీఫ్, ఇద్రేస్ , అబెద, ముబాశిర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**సామాన్యుడి అస్త్రం జనగామ :** సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో సిపిఎం జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగా సాయుద పోరాట ఉత్సవాలను జయప్రదం కోసం సిపిఎం జీపు జాతను జిల్లా కనకరెడ్డి సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు అనంతరం సిపిఎం జనగామ మండల కమిటీ కార్యదర్శి బోడ నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో కనకరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఏ పల్లెకు పోయినా ఎర్రజెండా చరిత్ర ఉంటుంది వాస్తవ చరిత్రను నేటి యువత అధ్యయనం చేయాలి ఆనాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత బిజెపి పార్టీకి లేదని అన్నారు నాడు తెలంగాణలో దొరలు భూస్వాములు నైజాం సర్కార్ అండతో ప్రజలను వెట్టి చాకిరి చేయించుకొని చిత్రహింసలకు గురి చేశారని ఎదురు తిరిగిన వారిని చంపారని అన్నారు మహిళలను అనేక రకాలుగా చిత్రహింసలకు గురి చేశారని ఆ బాధలు భరించలేక ప్రజలు ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టు నాయకుల అండతో గ్రామాలలో సంఘాలు పెట్టి దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, దేవుళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మల్లు స్వరాజ్యం, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, నల్ల నరసింహులు, మద్దికాయల ఓంకార్, ఎ సి రెడ్డి నరసింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, దర్శ్య నాయక్ తదితర కమ్యూనిస్టు నాయకుల నాయకత్వంలో ఎర్రజెండా చేతబూని ప్రజలు తిరుగుబాటు చేశారని అన్నారు ఆ పోరాట ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పడ్డాయన్నారు ఆ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టు నాయకులు ప్రజలు అమరులయ్యారని గుర్తు చేశారు అంతటి మహంతరమైన పోరాటాన్ని నేడు కేంద్రంలో ఉన్న బిజెపి నాయకులు హిందూ,ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు ఆ పోరాట పేరు ఎత్తడానికి కూడా వారికి అర్హత లేదని అన్నారు ఏ ఒక్క బీజేపీ,ఆర్ఎస్ఎస్ నాయకుడు వీర తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్న చరిత్ర లేదని అన్నారు నైజాం సర్కార్ పై





ముస్లింలు తిరగబడ్డారని ఆ పోరాటంలో నాయకత్వం వహించిన మగ్దుం మోహినిద్దీన్, అబ్దుల్ ఖాదర్, సోయాబుల్లాఖాన్, షేక్ బందంగి ఇలా ఎందరో ముస్లిం వీరులు సాయుధ పోరాటంలో పాల్గొన్నారు తెలిపారు హిందువులైన ఆనాటి దొరలు భూస్వాములు హిందువులైన మెజార్టీ ప్రజలను ఎందుకు చిత్రహింసలకు గురి చేశారని ప్రశ్నించారు తెలంగాణలో ఏ పల్లెకు పోయినా ఎర్రజెండా చరిత్ర ఉంటుందని ఏ తాతను అడిగిన కమ్యూనిస్టుల గొప్పతనం చెబుతారని తెలిపారు బిజెపి నాయకులు వాస్తవ చరిత్రను తెలుసుకోవాలన్నారు నేటి యువత రైతాంగ పోరాటాన్ని అధ్యయనం చేయాలని కోరారు ఈనెల 17వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ముగింపు బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీ రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఇవ్వాల రేపు జరిగే ఈ జాతాను జయప్రదం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య బోట్ల శేకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి హాజరుద్దీన్ అజ్మీరా సురేష్ బాల్నే వెంకటమలయ్య పి కనకచారీ డి సికిందర్ మద్దోజు రామాసోఃఖం కాస జగన్ సత్తయ్య బొట్టు సూరి బొట్టు శివ రామయ్య యాదగిరి పల్లెర్ల శెంకర్ తదితర్లు పాల్గొన్నారు

# షాద్ నగర్ గడ్డమీద తెలంగాణ ముద్దుబిడ్డ బూర్గుల..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**బూర్గుల వర్ధంతి సందర్భంగా ఘన నివాళి..**

**పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, జేఏసీ నాయకులు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** స్వాతంత్ర ఉద్యమకారుడుగా, కవిగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు పాత్ర ప్రశంసనీయమైనదని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా మలుచుకున్నారని వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. బూర్గుల వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మారుమూల గ్రామమైన గురుకులలో జన్మించి కవిగా, సమరయోధుడిగా, నాయకుడిగా, న్యాయవాదిగా భిన్న పాత్రలు పోషించిన బూర్గుల దేశానికే వన్నె తీసుకువచ్చారని ప్రశంసించారు. 14 భాషలలో అనర్గళంగా మాట్లాడగల సామర్థ్యం ఆయన సొంతమని అన్నారు. రక్షిత కౌలుదారు చట్టం ద్వారా నిరుపేదలకు భూములు ఇచ్చి ఆదుకున్న మహనీయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకటి చేయడం కోసం తన ముఖ్యమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప



మనసు ఆయనదని అభినందించారు. షాద్ నగర్ నియోజకవర్గం నుంచి తొలి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన బుర్గుల పనిచేసిన నియోజకవర్గంలో తాను ఈరోజు ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన చేసిన భూసంస్కరణలు దేశానికే ఆదర్శవంతంగా మారాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రాజు, బాలరాజు గౌడ్, మురళీమోహన్ (అప్పి), మాధవులు యాదవ్, ఆంజనేయులు, శేఖర్, పెంటయ్య, అంజి యాదవ్, గోపాల్ నాయక్, శీను నాయక్, అర్జున్, లక్ష్మణ్, తుపాకుల శేఖర్, మాణిక్యం, సీతారాములు, సుదర్శన్, భాస్కర్ గౌడ్, రమేష్, టీజేఏసీ నేతలు జనార్దన్, టీజీ శ్రీనివాస్, వీరేశం, కరుణాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు..

**రైతు సంఘం జాతీయ పూర్వపు ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులేనని రైతు సంఘం జాతీయ పూర్వపు ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు.. ఆదివారం నాడు షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో టిఎస్ యూటిఎఫ్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు గౌడ్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జాతీయ పూర్వపు హైదరాబాదు సంస్థానంలోని తెలంగాణ ప్రాంతం ఆనాడు నిజాం సైన్యం అండతో గ్రామాలలోని జాగిర్దారులు జమీందారులు దేశముక్ లు , భూస్వాములు ప్రజలపై తీవ్రమైన అణచివేతకు గురి చేస్తూ ఉండేవారని ఆనాడు అంటారనితనం కులవివక్ష మహిళలపై అత్యాచారాలు దాడులు నిత్య కృత్యం జరిగేటివని ప్రజలంతా శ్రమ దోపిడీకి గురై ఆకలితో అలమటించేవారని ఇలాంటి అనచీవేతలు దాడులు తీవ్రస్థాయికి చేరుకోవడంతో ప్రజలంతా కుల మతాలకతీతంగా ఏకమై కమ్యూనిస్టుల నాయకత్వంలో నిజాం సైన్యమైన రాజాకర్లకు గ్రామాలలోని పెత్తందారులకు వ్యతిరేకంగా 1946 నుండి 1948 సెప్టెంబర్ 17 వరకు భారత్ లో విలీనం అయ్యేవరకు ఉద్యమం కొనసాగిందని ఈ కాలంలోనే




భారత కమ్యూనిస్టు పార్టీ నిజాంకు సంబంధించిన సర్ఫే ఖాజ్ భూములు జాగిర్దారుల జమీందారుల భూస్వాములు ఆధీనంలోని 10 లక్షల ఎకరాల భూములను ఆక్రమించి ప్రజలకు పంచడం జరిగిందని అలాగే 3000 గ్రామాలలో సోషలిస్టు పాలన విధానాన్ని అమలు చేశారని తెలంగాణ భారత్ లో విలీనమైన తర్వాత పోరాటం ద్వారా సాధించుకున్న ఫలాలను అనుభవించడానికి హక్కుగా పొందడానికి అదే పోరాటాన్ని 1951లో రక్షితకౌలు దారి చట్టం వచ్చేదాకా కొనసాగించడం జరిగిందని ఈ చట్టం ద్వారా దున్నే వాడికి భూమి నినాదం సాధించడం జరిగిందని ఈ పోరాటం రెండు మతాల మధ్య జరిగింది కాదని రెండు వర్గాల మధ్య దోపిడిదారులు దోపిడీకి గురైన వారి మధ్య జరిగింది గా గుర్తించాలని వాస్తవ చరిత్రను ప్రజల ముందు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వెంకటరమణ, రాజు, శ్రీను నాయక్, జనార్ధన్, సత్యం, బాలయ్య, కృష్ణ, శ్రీకాంత్ లక్ష్మీదేవమ్మ, అరుణ, రాములు, శివారెడ్డి, వెంకటయ్య, రవికుమార్, వినీత్, నర్సింలు, రవీంద్రనాథ్, కురుమయ్య, కరుణాకర్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, బాల్రాజ్, కుర్మయ్య, మహమ్మద్, బాబు, సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

# ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా

**చిత్రంచి అందించిన రామకోటి రామరాజు**

**సృష్టిలో తల్లిని మించిన దైవం మరొకటి లేదు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** తల్లిని మించిన దైవం సృష్టిలో మరొకటి లేదని, అలాంటి తల్లిని కోల్పోవడం చాలా బాధాకారం అని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి మాతృమూర్తి ఇటీవలే వజ్రమ్మ మృతి చెందిన విషయం మనకు తెలిసిందే. వజ్రమ్మ చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి శనివారం నాడు దశదినకర్మ సందర్భంగా జగదేపూర్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారికి అందించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎవరు ఆపదలో ఉన్న నేనున్నాను అని ఎందరినో ఆదుకున్న మహావ్యక్తి ప్రతాప్ రెడ్డి అని వారి మాతృమూర్తి దూరమవ్వడం చాలా బాధాకరం అన్నారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మా అమ్మ గారి చిత్ర పటాన్ని అద్భుతంగా చిత్రించి స్వయంగా తీసుకొచ్చి ప్రేమతో నాకు అందివ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# బిజెపి ఎదుగుదలను ఆపాలని చూస్తున్న దుర్మార్గులకు ఖబర్దార్ హెచ్చరిస్తున్నాం..

**గజ్వేల్ పట్టణంలో శుక్రవారం రోజున జరిగిన జీఎస్టీ అవగాహన సదస్సులో ఎటువంటి ప్రోటోకాల్ తప్పిదం లేదు..**

**పంజాల అశోక్ గౌడ్, గజ్వేల్ మండలం బిజెపి అధ్యక్షుడు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో అయ్యప్ప టెంపుల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జీఎస్టీ వర్తక వాణిజ్య వ్యాపారస్తుల సమావేశంలో ప్రోటోకాల్ తప్పిదం జరిగిందని దుష్ప్రచారం చేస్తున్న వివిధ పార్టీ నాయకుల తీరును ఖండిస్తున్నాం.. నిన్న జరిగిన సమావేశంలో మున్సిపాలిటీలో జరిగినందున మున్సిపాలిటీ అధ్యక్షుడు వరకు ప్రోటోకాల్ ఉంటుంది అని తెలియక ఒకరు ఇద్దరు వచ్చి అలజడి సృష్టించి అక్కడ ఏర్పాటు చేసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఫ్లెక్సీలను చించడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం భారతీయ జనతా పార్టీలో ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉంటారు కానీ ఇలాంటి ఆకతాయి వ్యక్తులు బిజెపి పేరు చెప్పుకొని గజ్వేల్ లో పబ్బం గడుపుకుంటున్న వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని తెలియజేస్తున్నాం మేము గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ సైనికులుగా గజ్వేల్ లో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ గజ్వేల్లో పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చిన మమ్ములను బద్నాం చేస్తూ పార్టీ స్థాయిని దిగజార్చాలని చూస్తున్న కొంతమందికి ఖబర్దార్ హెచ్చరిస్తున్నాం గజ్వేల్ లో బిజెపి ఎదుగుదలను ఎవరు ఆపలేరు అని తెలియజేస్తున్నాం.

# నర్సారెడ్డి కీ షోకాజ్ నోటీసులు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ మాజీ ఏమ్మెల్యే తూకుంట నర్సారెడ్డికీ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు పంపించింది ఆదివారం గాంధీ భవన్ లో సమావేశమైన కమిటీ డీసీసీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్. ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ చేసింది వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని సూచించింది తన పై తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేశారనీ నర్సారెడ్డి అన్నారు

# బిజెపి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదు..

**గజ్వేల్ పట్టణ బిజెపి క్రియాశీల సభ్యులు కాశమైన నవీన్ అలియాస్ ఢిల్లీ నవీన్ కు బిజెపి షోకాజ్ నోటీసులు..**

**– గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి మాడుగురి నరసింహా ముదిరాజ్..**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పట్టణ బిజెపి క్రియాశీల సభ్యులు అయిన కాశమైన నవీన్ అలియాస్ ఢిల్లీ నవీన్ 12-09-25 రోజున గజ్వేల్ పట్టణం అయ్యప్ప దేవాలయం ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిఎస్టి అవగాహన సదస్సులో కాశమైన నవీన్ అలియాస్ ఢిల్లీ నవీన్ సమావేశ హాల్ దగ్గరికి వచ్చి అలజడి సృష్టించి అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించుతు అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ పార్టీ క్రమశిక్షణ చర్యలకు వ్యతిరేకంగా పాల్పడడం జరిగింది. భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శాఖ తరపున పూర్తిగా ఖండిస్తుందన్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అదేశాల మేరకు సోకజ్ నోటిస్ ఇవ్వడం జరిగింది మూడు రోజుల్లో జరిగిన అల్లర్లపై లిఖితపూర్వమైన వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొనడం జరిగింది. షోకాజ్ నోటీసులపై వివరణ బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. – గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి మాడుగురి నరసింహ ముదిరాజ్

# గురుకులాలపై మీడియా "తప్పుడు వార్తలు"..

**మీడియాపై నోరు జారిన డిప్యూటీ సెక్రటరీ లింగారెడ్డి**

**షాద్ నగర్ మంత్రి సభలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల నిరసన - ఆందోళన**

**మీడియాకు క్షమాపణ చెప్పిన మంత్రి లక్ష్మణ్ కుమార్**

**ఉద్యోగి వ్యాఖ్యల పట్ల చింతిస్తున్నట్లు ప్రకటన**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** ప్రభుత్వ గిరిజన గురుకులాల పై మీడియా ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు రాస్తుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ (అడ్మిన్, లీగల్) పి. లింగారెడ్డి వేదికపై నోరు జారీ మాట్లాడారు. మీడియాను కించపరిచే విధంగా లింగారెడ్డి వ్యాఖ్యలు ఉండడంతో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థానిక మీడియా ప్రతినిధులు మంత్రి సభలో తీవ్ర నిరసన తెలిపారు. లింగారెడ్డి వ్యాఖ్యలపై సభలో ఆందోళన వ్యక్తం చేశారు. షాద్ నగర్ పట్టణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రెండు రోజుల ముగింపు సదస్సుకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సంబంధిత శాఖ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే . సీతాలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మీడియా పట్ల తీవ్ర వ్యాఖ్యలు మాట్లాడుతూ.. గురుకులాలను అప్రతిష్ట పాలు చేసేందుకు మీడియా సంస్థలు కుట్ర పన్నుతున్నాయని భోజనాల్లో ఈగలు దోమలు పడుతున్నాయని తప్పుడు వార్తలు రాస్తుంటారని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా మీడియా వ్యవహరిస్తుందని తప్పుడు వార్తలు ఇస్తున్నారంటూ లింగారెడ్డి సభపై మాట్లాడారు. ఇది పద్ధతి కాదని టిడబ్ల్యూజేఎఫ్ సభలు ఒక చీటీని రాసి వేదికపైకి పంపించారు. లింగారెడ్డి ఆ చీటీని చదివి మరోసారి కూడా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకుండా మళ్లీ అవే పదాలను ఉపయోగించారు. అనంతరం ప్రభుత్వ సెక్రటరీ కె సీతాలక్ష్మి ప్రసంగం సమయంలో టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు జర్నలిస్టు కేపీ, సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, నరసింహారెడ్డి, బూర్గుల రమేష్, రమేష్, రాకేష్, పూర్ణచందర్, విష్ణు, 18 శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు వేదిక వద్దకు చేరుకొని ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో వేదిక వద్దకు పోలీసులు తదితరులు చేరుకున్నారు. లింగారెడ్డి మీడియాపై మాట్లాడిన తప్పుడు మాటలు వెనక్కి తీసుకోవాలని లేకపోతే సమావేశాన్ని మీడియా బైకాట్ చేస్తుందని జర్నలిస్టులు హెచ్చరించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి వేదిక దిగి వచ్చి జర్నలిస్టులకు క్షమాపణ చెప్పే ప్రయత్నం చేయగా పలువురు జర్నలిస్టులు ఆయనపై తీవ్రంగా మండిపడ్డారు. పద్ధతి మార్చుకోవాలని ఎలా పడితే అలా మీడియాపై నిందలు మోపి మాట్లాడడం సరికాదని జర్నలిస్టులు హెచ్చరించారు. ఎమ్మెల్యే చెప్పారని కోరుకుంటున్నాం లేదా మీరు గేటు దాటరు అంటూ జర్నలిస్టులు తీవ్రంగా హెచ్చరించారు.

**మంత్రిగా చింతిస్తున్నా...**

మీడియాపై లింగారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సరికావని ఈ వ్యాఖ్యలు దురదృష్టకరమని దీనికి తాను ఎంతో బాధపడుతున్నానని చింతిస్తున్నట్లు వేదికపై ప్రకటించారు. జర్నలిస్టులు గత తెలంగాణ ఉద్యమం సందర్భంగా చేసినవారి సేవలు తాను ఎన్నటికీ మరచిపోనని తన శాఖకు సంబంధించిన ఉద్యోగి ఇలా మాట్లాడడం తనను కూడా కలిసివేసిందని జర్నలిస్టు సోదరులు అన్యథా భావించకుండా క్షమించాలని మంత్రి స్వయంగా కోరారు. జర్నలిస్టుల పోరాట ఫలితమే రాష్ట్రం వచ్చిందని ఆ తరువాత గత పాలకుల ఉదాసీనతపై ప్రజలకు సమాచార చైతన్యం చేసినందుకే తమ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వచ్చిందని ఇవన్నీ తమకు తెలుసని జర్నలిస్టులు ఈ సమాజంలో ఎంతో కీలకమని వారు లేకపోతే ప్రభుత్వాలు ముందుకు సాగవని మంత్రి అభిప్రాయపడ్డారు. జరిగిన ఈ అసౌకర్యాన్ని పెద్ద మనసుతో మన్నించాలని తాను ఒక మంత్రిగా, అన్నగా క్షమాపణలు కోరుతున్నానని ఈ వివాదానికి మంత్రి ఫుల్ స్టాప్ పెట్టారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా మాట్లాడుతూ.. స్థానిక మీడియా గురించి ఆయన మాట్లాడలేదని ఇతర ప్రాంతాల్లో జరిగిన విషయాలను ఆయన మాట్లాడి ఉండవచ్చని వీర్లపల్లి శంకర్ అన్నారు. ఏది ఏమైనప్పటికీ అలా మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు. మంత్రి అదే విధంగా ఎమ్మెల్యే తదితర అధికారులు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టు నాయకులు శాంతించారు..

## 20.74 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పంపిణీ



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 47 మంది లబ్ధిదారులకు రూ. 20,74,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్ప వరమని, ఆపదలో ఉన్న నిరుపేదలకు ఇది ఆపన్నహస్తంగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రజాక్షేమమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు వందలాది కుటుంబాలు ఈ నిధి ద్వారా లబ్ధి పొందాయని, త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి ఆర్థిక సహాయం మొత్తాన్ని మరింత పెంచేలా వినతి పత్రం అందజేస్తానని గాంధీ వెల్లడించారు. లబ్యదారులు ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీకి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, మారబోయిన రాజు యాదవ్, కావూరి అనిల్, చిరుమూర్తి రాజు, అష్రాఫ్, క్రాంతి, అల్లం మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## మిలాద్ ఉన్ నబి ర్యాలీలో పాల్గొన్న వారికి పానీయాల పంపిణీ



**సామాన్యుడి అస్త్రం, బొల్లారం**

మిలాద్ ఉన్ నబి పురస్కరించుకుని ఆదివారం హనుమాన్ మందిరం సమీపంలోని దర్గా నుండి రింగ్ రోడ్ వరకు ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రశాంతంగా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారికి బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి పానీయాలు సమకూర్చారు. బొల్లారం పోలీసు ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి సామరస్యంగా పండుగలు జరుపుకోవడం ఆనందించాల్సిన విషయం అని అన్నారు.

## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ...



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి శ్రీమతి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలి పై దాడిచేసి సందీప్ మహారాజ్. .

**సామాన్యుడి అస్త్రం, మియాపూర్**




మియాపూర్ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలు రేకమ్మ తెలియ చేసిన సమాచారం ప్రకారం ఆలయనిర్మాణ సమయం నుండి ఆలయం లోపల పరిసర ప్రాంతంలో పూజసామాగ్రి షాప్ తాను నిర్వహించడం జరుగుతుందని, గత కొంత కాలంగా ఆలయంలో జరుగుతున్న అవకతవకాల పై హుండీ ఆదాయం విషయంలో జరిగిన అవకతవకాల పై ఈమధ్య కాలంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి కోర్టు ద్వారా ఇంజెంక్షన్ ఆదేశాలు పొందడం జరిగిందని. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ నిన్న సందీప్ మహారాజ్ అనే వ్యక్తి ఆయన అనుచరులతో ఆలయానికి సంబందించిన అకౌంట్ కు సంబందించిన బ్యానర్లను చింపడం తో పాటు ఈరోజు సందీప్ మహారాజ్ అతని అనుచరులు కటిక సాయి, శివరాజ్ ముదిరాజ్ లు మహిళ అనికూడా చూడకుండా అసభ్య పదజాలం తో నన్ను తిడుతూ దాడిచేయడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని రేకమ్మ తెలియజేసారు.

## నిరుద్యోగులపై హరీష్ రావ్ ది మొసలికన్నీరు

**టీ ఎస్ పి ఎస్ సీ లో ఉద్యోగాలు అమ్ముకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీది**

**నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట :** బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి టీ ఎస్ పి ఎస్ సీ లో ఉద్యోగాలు అమ్ముకున్నారని, అంతే కాకుండా క్వశన్ పేపర్స్ లీకులు చేసి కోట్లు సంపాదించారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... నిన్న జాబ్ మేళాలో హరీష్ రావు మాట్లాడుతూ టీ ఎస్ పి ఎస్ సీ లో ఉద్యోగులు మంత్రులు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. హరీష్ రావు ఆరోపిస్తున్న వాక్యాలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హరీష్ రావు ప్రభుత్వం పై కానీ మంత్రులపై కానీ...నిరాదరణమైన వాక్యాలు కానీ అనుచిత వాక్యాలు కానీ చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి,మల్లి బిఆర్ఎస్ నాయకులే కోర్ట్ లకు వెళ్లిన చరిత్ర మీదని దుయ్యబట్టారు. 10సంవత్సరాలు నోటిఫికేషన్ వేయక నిరుద్యోగులవయోపరిమితి దాటిపోయి అనేక మంది జీవనం దుర్లభం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొంతమంది వయసు దాటినవారు ఆశతో ఎదురు చూసి ఉద్యోగ ప్రకటనలు రాక వారికీ నిరాశే మిగిలిందన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేళాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేనితనంతో కోర్టులకు వెళుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం లాడుకుంటున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులూ ఎలాగో గత పది సంవత్సరాల తెలంగాణను దోచుకున్నారని,కేవలం రాజకీయ లబ్ది కోసమే హరీష్ రావు నిరుద్యోగుల పై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ డ్రామాలాడుతున్నరని మండిపడ్డారు. గతంలో సిద్దిపేటలో ఉద్యోగ నియామకాల్లో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా ఉచిత కోచింగ్ ఇప్పిస్తూ ,వారికీ ఉచిత భోజనన్నీ హరీష్ రావె తన స్వంత డబ్బులతో కలిపిస్తున్నట్లు బిల్డప్ లిస్తూ,పేపర్లలో టీవీలలో ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల్లో నిరుద్యోగుల ఓట్లకోసం డ్రామాలాడారని,కానీ ఆ ఉచిత భోజనాన్ని ప్రభుత్వం ద్వారా పెట్టారన్నారు.కేవలం హరీష్ రావు స్వంత డబ్బాకొట్టుకోవడం తప్ప నిరుద్యోగులకు చేసిందేమిలేదన్నారు.హరీష్ రావు చేసిన కోట్ల రూపాయల అవినీతిపై ఇప్పటికే ప్రభుత్వం విచారణ జరిగిందని,త్వరలో జైలుకు వెళ్లడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ ఎఫ్ ఎస్ సీ ఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి ,నాయకులు కల్లూరి నర్సింలు ,మీసం రాజు ,బర్ల స్వామి ,కొరిమి రాజు,కోడెల నాగరాజు ,కిసాన్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ బీజేపీ ఎస్ టి మోర్చా కొత్త అధ్యక్షుడిగా పి. రవీందర్ నాయక్




**సామాన్యుడి అస్త్రం, మియాపూర్**

మియాపూర్ డివిజన్ బీజేపీ ఎస్ టి మోర్చా అధ్యక్షుడిగా పి. రవీందర్ నాయక్ ఎన్నుకోబడ్డారు. మియాపూర్ నడిగడ్డ తండాకు చెందిన ఆయనను ఈ బాధ్యతలకు ఎంపిక చేసినందుకు శేర్లింగంపల్లి బీజేపీ ఇన్‌ఛార్జ్ రవి కుమార్ యాదవ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగేశ్వర్ గౌడ్, జిల్లా సెక్రటరీ పార్నంది మాణిక్ రావు, జిల్లా ఎస్ టి మోర్చా జనరల్ సెక్రటరీ విజయేందర్ సింగ్, అలాగే సీనియర్ నాయకులు రత్నకుమార్, చందు, ఆంజనేయులు మరియు తన సహచర నాయకులు, కార్యకర్తలకు రవీందర్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను సద్వినియోగం చేసుకొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరానగర్ కమాన్ శంకుస్థాపన



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి**

లింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లో నూతనంగా చేపట్టబోయే కమాన్ నిర్మాణపనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ని శాలువాలతో గౌరవప్రదంగా సత్కరించారు. అనంతరం, స్థానిక నాయకులతో కలిసి కాలనీలోని పలు సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ ఆఫ్జల్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మహమ్మద్, సత్తార్, దినేష్, సుధాకర్, ముకేష్, ఫయుమ్ స్థానికవాసులు తదితరులు పాల్గొ

# నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

**దిస్పూర్:** తనపై,తన తల్లి హీరాబెన్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను శివభక్తుణ్ని.. కాంగ్రెస్ విమర్శల విషాన్ని హరించేస్తా'అని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ అసోంలో దరంగ్ జిల్లాలో ఆదివారం వేలకోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని.. విమర్శల విషాన్ని హరించేస్తా. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.



**నా రిమోట్ కంట్రోల్ వాళ్లే**

కానీ దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు. నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను. అందుకే వాళ్లే నా యజమానులు, నా దేవతలు, నా రిమోట్ కంట్రోల్. నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదు' అని స్పష్టం చేశారు.

**చర్చకు దారితీసిన మోదీ రిమోట్ కంట్రోల్ వ్యాఖ్యలు ?**

అయితే, అస్సాం సభలో ప్రధాని మోదీ మరోసారి'రిమోట్ కంట్రోల్' వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ రిమోట్ కంట్రోల్ చేశారని మోదీ ఆరోపించారు. అలాగే, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాంధీ కుటుంబం రిమోట్ కంట్రోల్‌లో ఉన్నారని కూడా విమర్శించారు.

2019లో ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రముఖ అస్సామీ సంగీత కళాకారుడు భూపెన్ హజారికాకు భారతరత్న అవార్డ్‌తో సత్కరించింది. ఆ అవార్డుపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు గుప్పించారు. మోదీ గాయకులకు, నర్తకులకు అవార్డు ఇస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగడంతో ఖర్గే క్షమాపణలు చెప్పారు. ఖర్గే.. భూపెన్ హాజారికాను ఉద్దేశిస్తూ చేసిన విమర్శలను రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ తనతో ప్రస్తావించినట్లు మోదీ తాజాగా సభలో గుర్తు చేశారు.

**దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ రక్షిస్తోంది..: మోదీ**

'1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఇప్పటికీ ఉప్పు చల్లుతుంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడిందన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిస్తోందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**అవును.. ఖర్గే అనుచితంగా మాట్లాడారు**

అవును. భారత ప్రభుత్వం ఈ దేశపు ముద్దుబిడ్డ అస్సాం గర్వకారణం భూపేన్ హజారికాను భారతరత్నతో సత్కరించిన రోజున కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేశారు. మోదీ ఈ అవార్డును 'గాయకులు, నృత్యకారులకు'ఇచ్చారని అన్నారంటూ అస్సాం సభలో మోదీ గుర్తు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో.. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించారు. ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మోదీని, మోదీ తల్లిని కొందరు దూషించినట్లుగా ఓ వీడియోను విడుదల చేసింది. ఆ సమయంలో ఆ వీడియోపై ..మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగడం సరైందికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీహార్ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోను మోదీ, తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి ఉండటం తీవ్ర దుమారం రేగింది. కాంగ్రెస్ తనని వ్యక్తిగత హననం చేయడంపై ఇవాళ అస్సాంలో మోదీ స్పందించారు.

## భోపాల్ '90 డిగ్రీల' వంతెనకు పోటీగా

# నాగపూర్ 'బాల్కనీ ఫ్లైఓవర్'

నాగ్‌పూర్:మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన వింతైన ఫ్లైఓవర్ వార్తల్లో నిలిచింది. దీనిపై వెళ్లే వాహనదారులు తికమకపడటం ఖాయం అనిపించేలా దానిని నిర్మించారు. ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోనూ ఇలాంటి అద్భుతాన్నే నిర్మించారు. ఈ తాజా ఇంజినీరింగ్ పరిజ్ఞానం ఇప్పుడు అందరి దృష్టిని అలరిస్తోంది. నాగ్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్ అశోక్ చౌక్ సమీపంలోని ఒక ఇంటి బాల్కనీ భాగం గుండా వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికులు దీనిని ఎనిమిదవ అద్భుతం అని అంటున్నారు. భారత జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్‌ఏఐ), నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లు ఒక ఇంటి బాల్కనీ గుండా ఈ నిర్మాణం చేపట్టేముందు ఎందుకు దీనిని గమనించేలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ బాల్కనీ ఫ్లైఓవర్ గురించి ఇంటి యజమాని ప్రవీణ్ పాత్రే, అతని కుమార్తె సృష్టితో పాటు సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మేట్‌లు మీడియాతో మాట్లాడారు.పాత్రే, అతని కుమార్తె తెలిపిన వివరాల ప్రకారం.. వారి కుటుంబం ఆరు తరాలుగా ఆ ఇంట్లో నివసిస్తోంది. ఈ ఆస్తి దాదాపు 150 సంవత్సరాల నాటిది. ఈ ఇంటిని 25 సంవత్సరాల క్రితం పునరుద్ధరించారు. కాగా ఫ్లైఓవర్ తమ బాల్కనీని ఆనుకంటూ వెళ్లడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, భద్రతా ప్రమాదాల గురించి ఆందోళన చెందడం లేదని వారు అన్నారు. అయితే ఈ ఇంటి ప్లాన్‌కు ఆమోదం ఉందా? అని అడిగినప్పుడు వారు తప్పించుకునే సమాధానం ఇచ్చారు. 9.2 కిలోమీటర్ల మేర ఈ ఫ్లైఓవర్‌ను ఎన్‌హెచ్‌ఏఐ పర్యవేక్షణలో రూ. 998 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ వివాదంపై అధికారులు మాట్లాడుతూ దీనిపై ఇప్పటికే మున్సిపల్





కార్పొరేషన్‌కు తెలియజేశామన్నారు.ఈ అనధికార నిర్మాణాన్ని కూల్చివేయడం నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత అని అన్నారు. కాగా సౌత్ నాగ్‌పూర్ ఎమ్మెల్యే మోహన్ మేట్ మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యపరిచిందన్నారు. దీనికి కారకులైనవారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం బాల్కనీకి చేరుకునే ముందుగానే సంబంధింత అధికారులు నోటీసు జారీ చేసి, నిర్మాణాన్ని తొలగించి ఉండాల్సిందని ఆయన అన్నారు.

# అమెరికాకు షాకిచ్చిన చైనా..

# చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..!

ఇంటర్నెట్‌డెస్క్: ఎప్పుడూ చైనాపై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ, ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి. అమెరికా సెమీకండెక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనా లో తయారైన సెమీకండెక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది. ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకొంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది.




మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనాపై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నా మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లు..

**ఇంటర్నెట్‌డెస్క్:** 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం కాదంటూ ఇటీవల పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీని ద్వారా తాను వ్యక్తిగతంగా లబ్ధిపొందానంటూ వస్తోన్న విమర్శలపై కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈ సందర్భంగా తన మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లని, డబ్బుకు ఎలాంటి లోటు లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం నాగ్‌పుర్‌లో అగ్రికోస్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదన్నారు. 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?.. నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు. నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది. నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని. రైతుల శ్రేయస్సు కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి' అని పేర్కొన్నారు. ఇ20 ఇంధనం పాత వాహనాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందా..? డ్రైవింగ్‌ను దెబ్బతీస్తుందా..? అంటూ గతంలో పలు పోస్టులు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయి వాటిపై ఇప్పటికే కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఆ భయాలన్నీ నిరాధారమైనవని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇ20 పెట్రోల్ వాడకాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది అక్షయ్ మల్హోత్రా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, న్యాయస్థానం దీన్ని కొట్టేసింది. ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని, వాహన ఉద్గారాలను తగ్గించడం ఇంధన భద్రత, పర్యావరణ సంరక్షణ వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుందని పేర్కొంది.



## అస్సాంలో భూకంపం.. 5.8 తీవ్రతతో ప్రకంపనలు



**ఇంటర్నెట్ డెస్క్:** అస్సాంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతగా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాలోని ధెకియజులి ప్రాంతానికి 16 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. 5.కి.మీ లోతులో ఇది సంభవించిందని పేర్కొంది. భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం. అయితే, ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడించారు. మేఘాలయ, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్, చైనాలోనూ భూ ప్రకంపనలు వచ్చినట్లు తెలిసింది. అస్సాంలోని ఇదే ప్రాంతంలో (సోనిత్‌పుర్‌లో) వారం క్రితం 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రధాని మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలోనే ఉన్న విషయం తెలిసిందే. అస్సాం మాజీ సీఎం, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రంలో భారీ భూకంపం సంభవించిందని.. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని, ఇదే సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూకంప తీవ్రత అధికంగా ఉందని పేర్కొంటూ సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ నేత భూపెన్ కుమార్ బోరా కూడా తన నివాసంలో ఓ పూలకుండీ కదిలిపోతున్న వీడియోను పోస్టు చేశారు. దీని తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

## అర్ధ కుంభమేళా-2027.. పుణ్య స్నానాల తేదీలివే..

**హరిద్వార్ :** అఖిల భారత అఖాడా పరిషత్ హరిద్వార్ అర్ధ కుంభమేళా- 2027కు ప్రతిపాదిత తేదీలను ఆమోదించడంతో ఈ ఉత్సవానికి కౌంట్‌డౌన్ అధికారికంగా ప్రారంభమైంది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం త్వరలో అర్ధ కుంభ క్యాలెండర్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నప్పటికీ, వివిధ అఖాడాలకు చెందిన సాధువులు ఈ ఉత్సవం కోసం తరచూ సమావేశమవుతున్నారు. హరిద్వార్‌లో జరిగే అర్ధ కుంభమేళా- 2027కు సంబంధించిన మూడు ప్రధాన పుణ్య స్నానాల షెడ్యూల్ ను అఖాడా పరిషత్ ఖరారు చేసింది. 2027 మార్చి 6, మార్చి 8, ఏప్రిల్ 14 తేదీలలో ఈ షాహీ స్నానాలు జరగనున్నాయని తెలిపింది. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అర్ధ కుంభమేళా ప్రధానంగా హరిద్వార్, ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లలో జరుగుతుంటుంది.



## ర్యాలీలతో లండన్ ఉద్రిక్తం.. ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు

లండన్ నగరం శనివారం ఉద్రిక్తతలకు వేదికగా మారింది. వేలమంది నగర వీధుల్లోకి వచ్చి తమ నిరసనలను తెలియజేశారు. ఒకవైపు వలసదారులపై వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ ఆందోళనలు జరుగగా.. మరోవైపు జాత్యహంకారాన్ని ఖండిస్తూ 'స్టాండప్ టు రేసిజమ్' అనే నినాదంతో మరో ర్యాలీ జరిగింది. ఈ రెండు ర్యాలీల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు భారీఎత్తున మోహరించారు. అయినప్పటికీ ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. లండన్ వీధుల్లో వలసదారుల వ్యతిరేక ర్యాలీలో వేలమంది పాల్గొన్నారు. వలసలవల్ల తమ దేశంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిరసనకారులు తమ డిమాండ్లను గట్టిగా వినిపించడానికి నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. కానీ ఈ ర్యాలీలో కొంతమంది నిరసనకారులు హద్దులు దాటడంతో హింసాత్మకంగా మారింది. పోలీసులపై వాటర్ బాటిళ్లు, రాళ్లు రువ్వారు. దాంతో పోలీసులు 26 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో నగరంలో మరో నిరసన ర్యాలీ కూడా జరిగింది. స్టాండ్ అప్ టు రేసిజమ్ అనే సంస్థ నాయకత్వంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా 5 వేల మంది ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యతను ప్రోత్సహించాలని నిరసనకారులు కోరారు. వివిధ జాతులు, సంస్కృతుల ప్రజలు ఒకే దేశంలో సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ప్లకార్డులు, బ్యానర్‌లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, జాత్యహంకార వివక్షను ఖండిస్తూ ముందుకు నడిచారు.



# ఓల్డ్ బోయిన్‌పల్లిలోని మేధా స్కూల్ సీజ్



**హైదారాబాద్:** సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో డ్రగ్స్ తయారు చేస్తున్న మేధా హైస్కూల్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ స్కూల్‌ను సీజ్ చేసింది. మేధా స్కూల్ అనుమతులు సైతం రద్దు చేసింది విద్యా శాఖ. ఇక ఆ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**అసలు ఏం జరిగిందంటే..!**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలనే మ త్తుమందు తయారీ ఫ్యాక్టరీగా మార్చేశారు. ఉదయం పాఠశాల తరగతులు నిర్వహిస్తూనే గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో ఆల్ప్రాజోలం అనే మత్తుపదార్థాన్ని తయారు చేస్తున్నారు. స్వయంగా పాఠశాల కరస్పాండెంటే ఈ దందాకు తెరతీయడం గమనార్హం. సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో మేధా హైస్కూల్ కరస్పాండెంట్ మల్లేల జయప్రకాశ్‌గౌడ్ పాఠశాలలోనే ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) బృందం నిఘా పెట్టింది. శనివారం మధ్యాహ్నం జయప్రకాశ్‌గౌడ్ ఆల్ప్రాజోలంను కస్టమర్లకు విక్రయించేందుకు తీసుకెళ్తుండగా అప్పటికే మాటువేసి ఉన్న ఈగల్ బృందం అతడిని అదుపులోకి తీసుకుంది. అతడి వద్ద నుంచి 3.5 కిలోల ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. పాఠశాలలో తనిఖీ చేయగా.. రెండు గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ పరికరాలు గుర్తించారు.


ఈ సోదాల్లో తయారీలో ఉన్న 4.3 కిలోల ఆల్ప్రాజోలం, రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. జయప్రకాశ్‌గౌడ్‌కు సహకరిస్తున్న ఓల్డ్ బోయినపల్లి గంగపుత్ర కాలనీకి చెందిన గౌటె మురళీసాయి, బోయినపల్లి హస్మత్‌పేటకు చెందిన పెంటమోల్ ఉదయ్ సాయిని అరెస్టు చేశారు. పట్టుబడిన ఆల్ప్రాజోలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 50 లక్షల వరకు ఉంటుందని తెలిసింది.

ఓల్డ్ బోయినపల్లిలో..

బీటెక్ డిస్‌కంటిన్యూ చేసిన జయప్రకాశ్‌గౌడ్ హైదరాబాద్ ఓల్డ్ బోయినపల్లిలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని తొమ్మిదేళ్లుగా మేధ హైస్కూల్ నడుపుతున్నాడు. పాఠశాల కరస్పాండెంట్‌గా పనిచేస్తూనే మత్తుపదార్థాల తయారీ దందాకు తెరతీశాడు. వనపర్తి ప్రాంతానికి చెందిన జయప్రకాశ్... మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో కల్లు దుకాణాలకు ఆల్ప్రాజోలం సరఫరా చేయడం ప్రారంభించాడు. ఆల్ప్రాజోలం తయారీ ఫార్ములాను ఒకరి నుంచి నేర్చుకున్న తర్వాత తానే స్వయంగా తయారీ ప్రారంభించాడు. ఇందుకు తాను నడుపుతున్న పాఠశాల అయితే ఎవరికీ అనుమానం రాదన్న ఉద్దేశంతో ఇక్కడే రెండు పెద్ద గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ మొదలుపెట్టాడు. అవసరమైన కెమికల్స్. ఇతర పదార్థాలను రాత్రి సమయాల్లో తెచ్చేవాడు. ఉదయం పాఠశాల నడిచే సమయంలో ఆ రెండు గదులకు తాళం వేసి ఉంచేవాడు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా వెళ్లిన తర్వాత ఆల్ప్రాజోలం తయారీ మొదలుపెట్టేవాడు. ఈ విషయం పాఠశాల సిబ్బందికి, ఇతరులకు తెలియకుండా పాఠశాలతో సంబంధం లేని మురళీసాయి, ఉదయ్ సాయిలను తనతోపాటు చేర్చుకున్నాడు. గత ఆరు నెలలుగా ఇక్కడ ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా..? ఈ ఆల్ప్రాజోలంను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నారా? అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## ధరణిలో మాయమైన కోట్లాది ఎకరాలు....

# నాలుగు జిల్లాల్లో కనిపించని లెక్కలు




**హైదరాబాద్ :** కాళేశ్వరం పెద్ద స్కామని.. అందులో వేలకోట్ల అక్రమాలు జరిగాయని రేవంత్ నుంచి మొదలు పెడితే ఉత్తంకుమార్ రెడ్డి వరకు ఆరోపిస్తుంటారు. దాని తర్వాత గొర్రెలు.. ఫార్ములా ఈ రేస్ కుంభకోణాలు ఉంటాయని అంటుంటారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలు అసలు విషయాన్ని మర్చిపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ధరణి గురించి గులాబీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. తెలంగాణ భూ రికార్డులు మొత్తం డిజిటలైజ్ చేసామని.. వాటిని సరికొత్తగా మార్చామని వివరించారు. కానీ ఆ ధరణి పెద్ద మోసమని.. అందులోనే పెద్ద వ్యవహారం ఉందని అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ కూడా ధరణి పాపాలు తెలంగాణ రైతుల ఉసురు తీసుకుంటూనే ఉన్నాయి. తాజాగా దీనికి సంబంధించి ఒక కీలక విషయం బయటకు వచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో ధరణి రాక ముందుకు పట్టా భూములు 1.30 కోట్ల ఎకరాల వరకు ఉండేవి. ధరణి వచ్చిన తర్వాత ఏకంగా 25 లక్షల ఎకరాలకు పట్టా భూములు పెరిగాయి. ఫలితంగా 1.55 కోట్ల ఎకరాలకు పట్టా భూములు పెరిగిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వ, అటవీ, దేవాదాయ, వివాదాస్పద, వక్ఫ్ భూములు మాయమయ్యాయి. ధరణిలో భూములు మాయమైన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలలో అత్యధికంగా భూములు మాయమైనట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో భూముల ధరలు అధికంగా ఉండడంతోనే మాయమైనట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు నోటిపై చేయడానికి నిరాకరించిన భూములను కూడా టీజీటీఎస్ ద్వారా తమకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ను ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించింది. గత సర్కార్ పెద్దలు, చీఫ్ సెక్రటరీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే భూములలో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల నిర్వహణకు సంబంధించి చేసిన ఫోరెన్సిక్ ఆడిట్ కంటే ముందే టెర్రా సిస్ అనే సంస్థ ఈ వ్యవహారాన్ని అధికారులకు చెప్పింది. మార్చిన భూములకు సంబంధించిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందించింది. కాళేశ్వరం కేసును ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో పెట్టింది రేవంత్ ప్రభుత్వం. ఇంకా కొన్ని కేసులను కూడా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇవ్వడానికి రెడీగా ఉంది. అసలు గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కుంభకోణాల కంటే అతి పెద్ద మాయాజాలం ధరణి. ఇన్ని వివరాలు తెలిసాయి కాబట్టి రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా గులాబీ నేతలను బయటికి లాగుతుందా.. కటకటాల వెనక్కి పంపుతుందా.. అర్హులైన వారికి న్యాయం చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# పార్టీ ఫిరాయింపులు.. దానం విషయంలో కీలక ట్విస్ట్!

**హైదరాబాద్:** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో ట్విస్టుల మీద ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్.. పలువురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దీంతో, వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పారు. మరోవైపు.. ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మాత్రం బీఆర్ఎస్ నుంచి గెలిచినా కాంగ్రెస్‌లోనే ఉన్నట్టు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ నుంచి ఇంకా నోటీసులు రాలేదు. స్పీకర్ నుంచి నోటీసులు వచ్చిన ఎమ్మెల్యేలు దానికి తగ్గట్టు సమాధానం ఇస్తున్నారు. నాకు నోటీసులు వచ్చాక లీగల్ ఒపీనియన్ తీసుకొని సమాధానం ఇస్తాను. ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దానం నాగేందర్ పేరు ప్రముఖంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ గుర్తు మీద లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడంతో దానంపై వేటు పడటం ఖాయమన్న టాక్ బలంగా వినిపిస్తోంది. ఇప్పటికీ ఆయన స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడానికి ఇదే ప్రధాన కారణమన్న చర్చ జరుగుతోంది. దీంతో దానం నాగేందర్ అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఆ స్థానానికి రాజీనామా చేస్తానని పట్టుపడుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్ సెగ్మెంట్‌కు రాజీనామా చేసి.. ఇప్పటికే ఖాళీ అయిన జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తానని కోరుతున్నారనే చర్చ నడుస్తోంది. అయితే జూబ్లీహిల్స్ బరిలో ఎవరిని నిలిపితే బాగుంటుందని.. అభ్యర్థి ఎంపిక కోసం హైకమాండ్ సర్వేల మీద సర్వేలు చేయిస్తురని సమాచారం. ఇక, ఏ సర్వేలో కూడా టికెట్ రేసులో ఉన్న నేతలు బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి కూడా లేదని రిపోర్ట్ వచ్చిందని తెలుస్తోంది.



## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

-మొదటిపేజీ తరువాయి

ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, నర్సింగ్ సహా అన్ని కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింది. టెన్త్ తర్వాత ఉన్న అన్ని కళాశాలల విద్యార్థుల తరగతులకు రావొద్దని పేర్కొంది. అదే సమయంలో రేపటి నుంచి జరగాల్సిన పరీక్షలను సైతం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా పరీక్షలను వాయిదా వేయాలని వర్సిటీలను కోరినట్లు తెలిపింది. విద్యార్థులు రేపటి నుంచి కళాశాలకు రావొద్దని, వాటికి తాళాలు వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్.. 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయనుంది. 20 రోజుల క్రితమే కాలేజీల బంద్‌పై సీఎస్‌కు నోటీస్ ఇచ్చామని, కనీసం 21లోగా రూ. 1800 కోట్ల బకాయిలు చెల్లించాలని పేర్కొంది. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, అక్టోబర్ 31వ తేదీ నాటికి రెండో విడత బకాయిలు చెల్లించాలని ప్రధానంగా డిమాండ్ చేసింది. ఇక డిసెంబర్ 31వ తేదీ నాటికి మొత్తం బకాయిలు చెల్లించాల్సిందేనని తమ డిమాండ్‌లో పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రతీ ఏడాది మార్చి 30లోగా చెల్లించేలా జీవో ఇవ్వాలని అసోసియేషన్ పేర్కొంది.

## హైకమాండ్‌దే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా. జూబ్లీహిల్స్ లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి' అని పేర్కొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తాను పోటీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అంటున్నారు. తాను సికింద్రాబాద్ ఎంపీగా రెండు సార్లు గెలిచానని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభవృద్ధి కోసం కృషి చేశానన్నారు. ఎంపీ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశానన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా తన మనసులోని మాటను వెల్లడించారు అంజన్ కుమార్ యాదవ్. 'నా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి. అందులో భాగంగా నాకు టికెట్ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలిఉమ్మడి ఏపీ నుండి యాదవ సామాజికవర్గంకి మంత్రి పదవి కేటాయించారు. నాకన్న సీనియర్లు ఎవరు లేరు....నాకు అన్ని అర్హతలు ఉన్నాయి. హైదరాబాద్ నుండి ప్రాతినిథ్యం లేదు కాబట్టి నాకు అవకాశం ఇచ్చి మంత్రి ఇవ్వాలి. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నేను ఉన్న ఇప్పుడు నాకు అవకాశం ఇవ్వాలి. జూబ్లీహిల్స్‌లో సర్వే చేస్తే అంజన్ కుమార్ యాదవ్ పేరు వస్తుంది' అని పేర్కొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..? సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే సబిత ఫైర్



**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కేటాయిస్తారా లేదా అని నిలదీశారు. ఒక వైపు డబ్బులు లేవంటూనే ఉస్మానియా విశ్వ విద్యాలయానికి వెళ్లి ఎన్ని నిధులు కావాలో చెప్పండి అన్న సీఎం గారు.. ఆ నిధులతో పాటు ఇప్పటి వరకు బకాయిపడ్డ రూ. 10 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయండి అని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి వృత్తి విద్య కళాశాలలు, 16 నుండి డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ చేస్తామంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇంటర్ కళాశాలల పరిస్థితి కూడా అంతే.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక ప్రయివేట్ కళాశాలలు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేక, అద్దె ఇతర ఖర్చులకు నిధులు లేక మూత పడే స్థాయికి వచ్చాయి. హాజరు శాతం,ఉత్తీర్ణత అంటూ కొర్రిలు పెడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది. దాదాపు 20 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి గారు ఏం చేస్తున్నట్లు? చాలా కళాశాలల్లో ఫీజు బకాయిలు ఉన్నందున యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదు.. కొంత మంది డబ్బులు కట్టి తీసుకుంటున్నారు అని సబిత తెలిపారు. రాష్టానికి ఒక్క రూపాయి ఆదాయం రాని కరోనా సమయంలోనూ విద్యార్థులకు సంభంధించిన నిధులు ఆపలేదు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారు.. సరైన తిండి, వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పెద్ద ఎత్తున కళాశాలలు మూతపడుతున్నాయి. వేల కోట్ల కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తూనే ఉపాధ్యాయుల, ఉద్యోగుల టిఏ, డిఏలకు డబ్బులు లేవంటూన్నారు. ఇదెక్కడి న్యాయం సీఎం గారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల విదేశీ విద్యను సాకరం చేసే ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు వెంటనే విడుదల చేయండి. ఇప్పటికైనా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి ముఖ్యమంత్రి గారు అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు.

## సింగరేణిని రక్షించింది కేసీఆరే : మిర్యాల రాజిరెడ్డి




హైదరాబాద్ : సింగరేణిని రక్షించింది కేసీఆరే అని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి నిర్వీర్యం కావడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కారణమని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి మిర్యాల రాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 2050 వరకు థర్మల్ పవర్ వుండవద్దని కుట్ర పన్నారు. బొగ్గు బ్లాకులను ప్రయివేటీకరణ చేస్తున్నారు. కేసీఆర్ ను ఒప్పించి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పించింది కేసీఆర్ ప్రభుత్వం. సింగరేణిలో 40వేలమంది కార్మికులు ఉండటానికి కారణం కేసీఆర్. కేసీఆర్ సీఎం కాకపోతే సింగరేణిలో 25వేల మంది ఉద్యోగులు ఉండేవారు కాదు అని రాజి రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కార్మికసంఘాలకు గౌరవాధ్యక్షులుగా పనిచేసినవారు రాజీనామా చేశారు. తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం మీటింగ్ పెట్టుకుని కొప్పుల ఈశ్వర్‌ను ఎన్నుకున్నాం. కార్మిక చట్టాలకు అనుగుణంగా కొప్పుల ఈశ్వర్‌ను గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నాం. అంతకుముందు అనేకమంది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి గౌరవాధ్యక్షులుగా పని చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా ప్రకటించకపోతే కార్యాచరణ ప్రకటిస్తాము అని రాజిరెడ్డి హెచ్చరించారు.



# చిరంజీవితో 'మిరాయ్' దర్శకుడు సినిమా

తేజ సజ్జా, మంచు మనోజ్, శ్రియ కీలక పాత్రల్లో నటించిన ఫాంటసీ అడ్వెంచర్ మూవీ మిరాయ్... దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు పొందాడు. సుమారు పదేళ్లుగా సినీ రంగంలో ఉన్న ఆయన మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు. అయితే, తాజాగా మెగాస్టార్ చిరంజీవితో కార్తీక్ సినిమా ఛాన్స్ దక్కించుకున్నాడు. కానీ, దర్శకుడిగా కాదు. వాల్తేరు వీరయ్య విజయం తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో మరో సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించే అవకాశముంది. త్వరలోనే సెట్స్ మీదకు ఈ ప్రాజెక్ట్ వెళ్లనుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా కార్తిక్ ఘట్టమనేని చేయబోతున్నారు. మెగాస్టార్‌తో తొలిసారి ఆయనకు ఛాన్స్ రావడంతో ఆయన సంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిన్ను కోరి, ఎక్స్‌ప్రెస్ రాజా,ధమాకా, కార్తికేయ, చిత్రలహరి వంటి సినిమాలకు ఆయన సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. తాజాగా విడుదలైన మిరాయ్ మూవీ సినిమాటోగ్రాఫర్ కూడా కార్తిక్ కావడం విశేషం. సినిమాటోగ్రాఫర్‌గా కార్తీక్‌కు మంచి గుర్తింపు ఉంది. దర్శకుడిగా పనిచేస్తూనే ఆయన తన కెమెరాకు కూడా పని చెప్తారు. డైరెక్టర్‌గా తొలిచిత్రం సూర్య వర్సెస్ సూర్య తర్వాత మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు.



## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న బెల్లంకొండ 'కిష్కిందపురి'

టాలీవుడ్‌లో యువ హీరోగా తనకంటూ ఒక ప్రత్యే కతను చాటుకుంటున్న బెల్లంకొండ శ్రీనివాస్‌కు తాజాగా విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం అద్భుతమైన విజయాన్ని అందించింది. వివిధ జానర్‌లలో సినిమాలు చేస్తూ వెళ్తున్న బెల్లంకొండ శ్రీనివాస్.. గతంలో 'జయ జానకి నాయక'తో యాక్షన్ ఎంటర్టైనర్‌గా, 'రాక్షసుడు'తో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు 'కిష్కిందపురి'తో హారర్ జానర్‌లో అదరగొట్టారు. సెప్టెంబర్ 12న విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ మార్కును దాటేసి టాలీవుడ్‌లో ఒక సంచలనంగా నిలిచింది. పక్కా హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు మౌత్ టాక్ బాగా కలిసొచ్చింది. మొదటి రోజు 50 వేల టికెట్లు అమ్ముడవగా.. రెండో రోజు ఏకంగా 75 వేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఇటీవలి కాలంలో టాలీవుడ్‌లో హారర్ సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేక పోతున్నాయి. అలాంటి సమయంలో 'కిష్కిందపురి' మంచి కథ, కథనంతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పవచ్చు. సినిమా కథనంలో అనవసరమైన హంగులు లేకుండా అనుకున్న పాయింట్‌ను స్పష్టంగా తెరపై చూపించడంలో చిత్ర బృందం సక్సెస్ అయింది.

## ప్రముఖ దర్శకుడికి డాక్టరేట్ ప్రదానం

ప్రముఖ చిత్ర దర్శకుడు వెట్రిమారన్ గౌరవ డాక్టరేటు పొందారు. చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ వేల్స్ ఇన్‌స్టిట్యూట్ తరపున ప్రదానం చేశారు. చెన్నైలోని పల్లవరంలో ఉన్న వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ 15వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమలో అద్భుత విజయం సాధించిన శ్రీ గోకులం గ్రూప్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ ఎ.ఎం. గోపాలన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక చిత్రాలకు దర్శకత్వం వహించి జాతీయ అవార్డులు గెలుచుకున్న దర్శకుడు వెట్రి మారన్‌కు గౌరవ డాక్టరేట్‌లను వారు ప్రదానం చేశారు. వడచెన్నై, అసురన్, విడుదలై, ఆడుకాలమ్,కాక్క ముట్టై వంటి అవార్డ్ విన్నింగ్ చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. అనంతరం క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన క్రికెటర్ అశ్విన్‌కు కూడా గౌరవ డాక్టరేట్ అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4,992 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేల్స్ ఎడ్యుకేషన్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతా గణేశ్, రిజిస్ట్రారర్ డాక్టర్.పి.శరవణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్.ఎం.భాస్కరన్, అసోసియేట్ ఛాన్సలర్ డాక్టర్.ఎ.జ్యోతి మురుగల్, ప్రొఫెసర్లు, యూనివర్సిటీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో ఇదే యూనివర్సిటీ నుంచి మెగా హీరో రామ్ చరణ్ కూడా గౌరవ డాక్టరేట్ పొందారు.



# ప్రపంచ రికార్డు బద్దలు కొట్టిన భారత ఓపెనింగ్ జోడి

ఆస్ట్రేలియాతో వన్డేలో భారత మహిళా క్రికెట్ జట్టు ఓపెనర్లు స్మృతి మంధాన ప్రతీకా రావల్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఇద్దరూ అర్ధ శతకాలతో చెలరేగి వందకు పైగా పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ క్రమంలోనే పాతికేళ్లుగా బెలిండా క్లార్క్- లిసా కైట్లీ పేరిట ఉన్న వన్డే ప్రపంచ రికార్డును స్మృతి- ప్రతీకా బద్దలు కొట్టారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్-2025 సన్నాహకాల్లో భాగంగా భారత్- ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడుతున్నాయి. ఇందులో భాగంగా చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్‌లో ఆదివారం నాటి తొలి వన్డేలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (96 బంతుల్లో 64), స్మృతి మంధాన (63 బంతుల్లో 58) అర్ధ శతకాలతో అదరగొట్టగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (57 బంతుల్లో 54) కూడా హాఫ్ సెంచరీతో ఆకట్టుకుంది. అయితే, మిగతా వారంతా తేలిపోయారు.

**281 పరుగులు**

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 11, జెమీమా రోడ్రిగ్స్ 18 పరుగులు మాత్రమే చేయగా.. రిచా ఘోష్ 25, దీప్తి శర్మ 20 (నాటౌట్) ఫర్వాలేదనిపించారు. రాధా యాదవ్ 19 పరుగులు చేసింది. ఈ క్రమంలో నిర్ణీత 50 ఓవర్లలో భారత జట్టు ఏడు వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో మేగన్ షట్ రెండు వికెట్లు పడగొట్టగా.. కిమ్ గార్త్, అన్నాబెల్ సదర్‌లాండ్, అలనా కింగ్, తాహిలా మెగ్రాత్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. గతేడాది నుంచి భారత జట్టు ఓపెనర్లుగా వస్తున్న స్మృతి మంధాన- ప్రతీకా రావల్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నారు. ఇప్పటికే మహిళల వన్డే క్రికెట్‌లో అత్యుత్తమంగా 84.66 సగటుతో వెయ్యి పరుగులు



చేసిన తొలి జంటగా వీరు చరిత్రకెక్కారు. తాజాగా మరో వరల్డ్ రికార్డును స్మృతి- ప్రతీకా తమ పేరిట లిఖించుకున్నారు. ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఏ వికెట్‌కైనా అత్యధిక పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా నిలిచారు. ఆసీస్‌తో తొలి వన్డే సందర్భంగా స్మృతి- ప్రతీకా ఈ రికార్డు నమోదు చేశారు. కాగా 2025లో ఇప్పటి వరకు స్మృతి- ప్రతీకా కలిసి 958 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అంతకుముందు.. 2000 సంవత్సరంలో బెలిండా క్లార్క్- లీసా కేట్లీ (ఆసీస్) 905 పరుగుల పార్ట్‌నర్‌షిప్ సాధించగా.. స్మృతి- ప్రతీకా తాజాగా వారిని అధిగమించారు. అంతేకాకుండా.. భారత మహిళా వన్డే క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌లోనే ఎక్కువసార్లు 100 ప్లస్ ఓపెనింగ్ గణాంకాలు నమోదు చేసిన క్రికెటర్లుగా స్మృతి- ప్రతీకా చరిత్రకెక్కారు. జయా శర్మ- కరుణా జైన్ 25 ఇన్నింగ్స్‌లో ఐదుసార్లు వందకు పైగా భాగస్వామ్యం సాధించగా.. స్మృతి- ప్రతీకా 15 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ అందుకున్నారు.

## హై జంప్ ఫైనల్లో సర్వేశ్.. తొలి భారతీయుడిగా రికార్డు

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత హై జంపర్ సర్వేశ్ కుశారే చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటుతూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత గియన్‌మార్కో తంబేరిని వెనక్కి నెట్టిసి పతకానికి మరింత చేరువయ్యాడు. తద్వారా భారత్ నుంచి ఈ విభాగంలో ఫైనల్ చేరిన తొలి పురుష అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు సర్వేశ్. జపాన్ రాజధాని టోక్యో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో సర్వేశ్ కుశారే కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తన బలాన్నంతా కూడదీసుకొని జంప్ చేశాడు. ఫైనల్ అర్హతకు నిర్దేశించిన 2.16 మీటర్ల ఎత్తు దూకడంలో తొలి ప్రయత్నంలో విఫలం అయినప్పటికీ.. ఒత్తిడికి లోనవ్వలేదు సర్వేశ్. రెండో ప్రయత్నంలో 2.2 5 మీటర్ల ఎత్తు దుమికి ఫైనల్ బెర్తు సాధించాడు. సర్వేశ్‌తో కలిపి 13 మంది ఫైనల్ బెర్తు సొంతం



చేసుకున్నారు. పతక వేటలో భారత స్టార్ మెరుగైన ప్రదర్శన చేయాలని యావత్ భారతం కోరుకుంటోంది.

**స్పోర్ట్స్**

## టీమిండియానే ఫేవరెట్.. ఈ రెండు వ్యూహాలతోనే పాక్‌కు చెక్ పెడుతాం..!

భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ ఫైట్‌కు మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. అబుదాబీ వేదికగా రాత్రి 8 :00 గంటలకు దాయాది జట్లు లీగ్ దశ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఎప్పటిలానే ఈసారి కూడా చిరకాల



ప్రత్యర్థుల మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. అయితే%ా% మూడేళ్ల క్రింత టీ20 వరల్డ్ కప్‌లో.. రెండేళ్ల కింద స్వదేశంలో పాక్‌ను మట్టికరిపించిన టీమిండియా అదే జోరు చూపాలనే కసితో ఉంది. అందుకు తమ వద్ద రెండు వ్యూహాలు ఉన్నాయంటున్నాడు అసిస్టెంట్ కోచ్ రియాన్ డస్చేట్ ఇంతకూ అవేంటో తెలుసా..? 'ఆసియా కప్ వంటి మెగా టోర్నీల్లో మ్యాచ్ రోజు వ్యూహాల్ని ఎలా అమలు చేస్తాం? అనేది చాలా కీలకం. ఈ మధ్యకాలంలో భారత జట్టు ఫామ్ బట్టి నేను నిజాయతీగా చెబుతున్నా.. ఈసారి టీమిండియానే ఫేవరెట్. పాక్‌తో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ అయినా, బౌలింగ్ అయినా మా వ్యూహాత్మకంగా ముందుకెళ్తాం. బ్యాటింగ్ అనుకోండి 120 బంతులు ఆడడం మీదే ఆటగాళ్ల దృష్టి పెడుతారు. అదే బౌలింగ్ చేయాల్సి వస్తే.. 20 ఓవర్లు మెరుగ్గా, నిలకడగా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. అందుకే.. టీమిండియా క్రికెటర్లు అంచనాలకు తగ్గట్టు రాణించేందుకు సిద్ధమవుతున్నారు' అని అసిస్టెంట్ కోచ్ పేర్కొన్నాడు. అలానే ప్రత్యేక సన్నద్ధత కూడా చేయడం లేదని కోచ్ గౌతం గంభీర్ జట్టు సభ్యులకు గేమ్ ప్లానింగ్ వివరించడానికి చెప్పాడీ సహాయక కోచ్. 'ఆసియా కప్‌లో మాకు ప్రతి మ్యాచ్ కీలకమే. పాక్‌తో మ్యాచ్ కూడా అలాంటిదే. అందుకే ఈ వారంలో భారత ఆటగాళ్లు క్తొ ప్రయోగాలు ఏమీ చేయలేదు. పాక్‌తో ఆడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నా సరే.. బీసీసీఐ, ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ ముందుకు సాగుతున్నాం' అని డస్చేట్ వివరించాడు.

**టీమిండియా 10 విజయాలు**

ఆసియా కప్‌లో ఇప్పటివరకూ భారత్, పాక్ జట్లు 19 సార్లు తలపడ్డాయి. ప్రత్యర్థిని వణికిస్తూ టీమిండియా 10 విజయాలు సాధించింది. ఆరింటా ఓడగా.. మూడు మ్యాచుల్లో ఫలితం తేలలేదు. పదిహేడో సీజన్‌లో ఆదివారం రాత్రి దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, పాక్ తలపడనున్నాయి. రాత్రి 730 గంటలకు టాస్ పడనుంది. 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.